
8లో..

## మావోయిస్టు పార్టీ డీవీసీఎం లొంగుబాటు

- పద్మకు రివార్డ్ అందించిన ఎస్పీ శబరీష్


# వరంగల్ వాయిస్
Evening Daily

సంపుటి : 04 | సంచిక : 140
పేజీలు : 08 | వెల: రూ.5/-
సోమవారం
ఫిబ్రవరి 24, 2025
www.epaper.warangalvoice.net | www.warangalvoice.net




# ఆదరించండి

## అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తా..






- ప్రచారంలో దూసుకుపోతున్న సుందర్ రాజ్ యాదవ్
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ
- సకల జనుల స్వతంత్ర అభ్యర్థి అంటూ ప్రచారం
- ఒక్కటవుతున్న బీసీ సంఘాలు
- రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ

వరంగల్-
ఖమ్మం-నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో కుడా మాజీ చైర్మన్, బీసీ బిడ్డ ఎస్.సుందర్ రాజ్ యాదవ్ దూసుకుపోతున్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ కాలంనుంచి బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా పనిచేసిన సుందర్ రాజ్ ఆ పార్టీకి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఉన్నత చదువులతోపాటు ఉన్నత ఆశయాలతో రాజకీయాల్లోకి వచ్చిన ఆయనకు ఉపాధ్యాయ వృత్తితోపాటు వారి సమస్యల మీద సంపూర్ణ అవగాహన ఉంది. మూడు దశాబ్దాలకు పూర్వమే మాస్టర్జీ డిగ్రీ కళాశాలను స్థాపించి ఎంతో మంది విద్యార్థులు ఉన్నత స్థానంలో స్థిరపడేందుకు బాటలు వేశారు. దీంతో అయనను సకల జనుల స్వతంత్ర అభ్యర్థి అంటూ అందరూ చెప్పకొంటున్నారు. ఇంటలెక్చువల్ ఫోరం ద్వారా బీసీ వాదాన్ని భుజానికెత్తుకున్న సుందర్ రాజ్ కు బీసీ సంఘాలు సైతం అండగా నిలుస్తున్నాయి. ఆయన విజయమే లక్ష్యంగా కులాల వారీగా సమావేశాలు నిర్వహిస్తూ తమ మద్దతు ప్రకటిస్తున్నాయి. దీంతో సుందర్ రాజ్ యాదవ్ గెలుపు నల్లేరుపై నడకే అని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి.

- వరంగల్ వాయిస్ ప్రతినిధి

వివరాలు2లో..


8లో..

## ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఉత్సవాలు
- శివరాత్రిని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు

## వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు

- అందుకు తగ్గట్టుగానే బడ్జెట్ కేటాయింపులు
- నేడు ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్నాయ్
- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్



2లో..


8లో..

## అమ్మ.. కన్నావు.. చంపావా..!

- తల్లి ఇచ్చిన గడ్డిమందు తాగి చిన్నారి మృతి
- పోలీసు అధికారితో సంబంధం ఉన్నట్లు ఆరోపణ
- మృతదేహంతో 12 గంటలు గ్రామస్తుల ధర్నా
- పోలీసుల హామీతో విరమణ

# ఆదరించండి..

## అన్ని సమస్యలకు పరిష్కారం చూపిస్తా



- ప్రచారంలో దూసుకుపోతున్న సుందర్ రాజ్ యాదవ్
- టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ
- సకల జనుల స్వతంత్ర అభ్యర్థి అంటూ ప్రచారం
- ఒక్కటవుతున్న బీసీ సంఘాలు
- రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ

**వరంగల్ వాయిస్ ప్రతినిధి :** రాష్ట్రంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నిక జరుగుతున్న వరంగల్–నల్లగొండ–ఖమ్మం నియోజకవర్గంలో గెలుపు కోసం అభ్యర్థుల్లో పోటాపోటీ నెలకొంది. మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగియనున్న నేపథ్యంలో అభ్యర్థుల ప్రచారం తారస్థాయికి చేరింది. అయితే బీజేపీ ఒక్కటే తమ అభ్యర్థిగా పులి సర్వోత్తమ్‌రెడ్డిని బరిలో నిలపగా.. కాంగ్రెస్, బీఆర్ఎస్ తటస్థంగా ఉన్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో రాజకీయ పార్టీల ప్రమేయం కంటే, ఉపాధ్యాయ సంఘాల మధ్య పోటీనే ఎక్కువగా మారింది. సిటింగ్ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మరోసారి యూటీఎఫ్ నుంచి బరిలో ఉండగా.. పీసీసీ అధికార ప్రతినిధి, టీపీఆర్టీయూ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, పీఆర్‌టీయూ–టీఎస్ నుంచి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, బీసీ సంఘాల మద్దతుతో కుడా మాజీ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ తో కలిపి మొత్తం 23మంది పోటీ పడుతున్నారు.




### పోటాపోటీ ప్రచారం..

వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీలో గెలవడం ద్వారా ఉపాధ్యాయ వర్గాల్లో తమ పట్టును చాటేందుకు ప్రధాన అభ్యర్థులు, సంఘాలు పోటాపోటీగా వ్యూహాలు అమలు చేస్తున్నాయి. ఈ నియోజకవర్గంలో 27,088 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇందులో 16,932 మంది పురుషులు కాగా 10,156 మంది మహిళా ఉపాధ్యాయులున్నారు. ఇందుకుగాను ఈ నెల 27న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరుగనుంది.

### బీసీల మద్దతు..

ఇంటలెక్చువల్ ఫోరం ద్వారా బీసీ వాదాన్ని భుజానికెత్తుకున్న సుందర్ రాజ్ యాదవ్ కు బీసీ సంఘాలు అండగా నిలుస్తున్నాయి. కులాల వారీగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించి సుందర్ రాజ్ గెలుపునకు బాటలు వేస్తున్నారు. బీసీలంతా ఒక్క తాటి మీదకు రావడం ద్వారా తమ సత్తాను ఎమ్మెల్సీ ఎన్నికలనుంచే చాటాలని తీర్మాణం చేస్తున్నారు. అన్యాయాన్ని ప్రశ్నించడంలో, న్యాయమైన హక్కులను సాధించడంలో నిత్యం ముందుండే సుందర్ రాజ్ యాదవ్ కు యావత్ లోకం అండగా నిలుస్తోంది. దీంతో ఆయన గెలుపు నల్లేరుపై నడకగా మారింది.

### సమస్యల పరిష్కారమే లక్ష్యం..

ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానంటూ సుందర్ రాజ్ యాదవ్ హామీ ఇస్తున్నారు. జీఓ నెంబర్ 317 ను సమీక్షించడంతోపాటు సీపీఎస్ విధానాన్ని రద్దుకు పాటుపడుతానంటున్నారు. మెరుగైన పీఆర్సీ అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న అన్ని డీఏలను వెంటనే విడుదల చేయాలని, అన్ని ఆసుపత్రుల్లో అన్ని రకాల వ్యాధులకు ఈహెచ్ఎస్ వర్తింప చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా 30 సమస్యలను గుర్తించి వాటిని కరపత్రంగా ముద్రించి ఉపాధ్యాయుల ముందుకు వచ్చిన సుందర్ రాజ్ కు జేజేలు పలుకుతున్నారు. టీచర్స్ ఎమ్మెల్సీ బరిలో నిలిచిన పలువురకి అసలు ఉపాధ్యాయుల సమస్యలే తెలియని పరిస్థితిలో ఉన్నారంటున్నారు.

### నెంబర్ 19..

వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీలో బరిలో మొత్తం 23 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారు. ఇందులో ఎవరికి వారు తమను గెలిపించాలంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే బీసీ బిడ్డ సుందర్ రాజ్ యాదవ్ మాత్రం ప్రచారంలో ముందు వరుసలో ఉన్నారు. ఆయనకు అన్ని సంఘాలు మద్దతుగా నిలుస్తున్నాయి. అయితే సుందర్ రాజ్ మాత్రం నమూనా బ్యాలెట్ పేపర్ తో ఉపాధ్యాయుల్లో అవగాహన కల్పిస్తున్నారు. సీరియల్ నెంబర్ 19 లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న తనకు మొదటి ప్రాధాన్యం ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు.





## సుందర్ రాజ్ గెలుపే లక్ష్యం

- సంపూర్ణ మద్దతు తెలిపిన టీజీఏఆర్ఐఈఏ

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుందర్ రాజ్ యాదవ్ కు మద్దతుగా తెలంగాణ గవర్నమెంట్ ఆల్ రెసిడెన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (టీజీఏఆర్ఐఈఏ) కీలక ప్రకటన చేసింది. ఆయనను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని టీజీఏఆర్ఐఈఏ అధ్యక్షుడు నర్సింహుల్ గౌడ్ ప్రకటించారు. సుందర్ రాజ్ యాదవ్ మండలిలో ఉంటు తామే ఉన్నట్లుగా భావిస్తామన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై మండలిలో కొట్లాడే నాయకుడు సుందర్ రాజ్ యాదవ్ ను గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో టీజీఏఆర్ఐఈఏ ప్రధాన కార్యదర్శి ఎస్.గణేష్, ఆనంద్, షైన్ కుమార్ యాదవ్, పలువురు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు

- అందుకు తగ్గట్టుగానే బడ్జెట్ కేటాయింపులు
- నేడు ప్రపంచ దేశాలు మన వైపు చూస్తున్నాయ్
- మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వికసిత్ భారత్ లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని, అందుకు తగ్గట్టుగానే బడ్జెట్ కేటాయింపులు జరిగాయని భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ తెలిపారు. బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా బడ్జెట్ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవరెడ్డి అధ్యక్షతన వరంగల్ చౌరస్తాలోని కె–కన్వెన్షన్ లో నిర్వహించిన వికసిత్ భారత్ – వికసిత్ బడ్జెట్ – 2025 సమావేశానికి బూర నర్సయ్య గౌడ్ ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసిందన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ దేశస్థితిగతిని మార్చే విధంగా అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయన్నారు. అభివృద్ధి, పెట్టుబడుల సాధన లక్ష్యంగా కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ అద్భుతమైన బడ్జెట్ ని రూపొందించిందన్నారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపుతో కోట్లాది మందికి ఊరట లభించిందన్నారు. రక్షణ, విద్య, వైద్యం, వ్యవసాయం, స్కిల్ డెవలప్ మెంట్ కు బడ్జెట్ లో ఎంతో ప్రాధాన్యం ఇచ్చారన్నారు. తెలంగాణలో కులగణన సర్వే స్వచ్ఛత, నిజాయితీ ప్రశ్నార్థకమన్నారు. బీసీల్లో ముస్లింలను కలిపి మతపరమైన రిజర్వేషన్లు ఆపాదించి బీసీలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ప్రజలు ఆలోచించాలన్నారు. కేంద్రం బీసీల కోసం విశ్వకర్మ యోజన పథకాన్ని ప్రవేశపెట్టి పనిముట్లు అందిస్తున్నట్లు వెల్లడించారు. బీజేపీ ప్రభుత్వం డాక్టర్ అంబేద్కర్ ను అన్ని విధాల గౌరవించేలా ఆయన ఉన్న ప్రదేశాలను పంచతీర్థాలుగా అభివృద్ధి చేస్తుందన్నారు. బీజేపీ పాలనలోనే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చిందని గుర్తు చేశారు. 2025–26 బడ్జెట్ అన్ని వర్గాలకు మేలు చేసేదిగా ఉందన్నారు. జన్ దన్ యోజన పథకంతో 80కోట్ల మంది బ్యాంకింగ్ కు అనుసంధానం అయ్యారన్నారు. అందులో 80శాతం మహిళలు ఉన్నారని, కోవిడ్ సమయంలో ప్రారంభించిన గరీబ్ కళ్యాణ్ యోజన పథకంతో పేదలకు ఇప్పటికీ ఉచిత బియ్యం అందుతుందన్నారు. అయితే పేదలకు మేలు చేసేలా రూపొందిచన బడ్జెట్ ను చూస్తే కొన్ని పార్టీలకు వనకు పుడుతుందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు బాకం హరిశంకర్, మల్లాడి తిరుపతి రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ కమిషనర్ ప్రభాకర్, అడ్వకేట్ రమేష్, వ్యాపారస్తులు, మేధావులు పాల్గొన్నారు.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
సోమవారం, ఫిబ్రవరి 24, 2025

# సామూహిక విష్ణుసహస్ర నామ పారాయణం

## ▪ గోమాతల చెంతన ఏకాదశి వేళ సామూహిక పఠనం



**వరంగల్ వాయిస్, వరంగల్ :** సకల దేవతలకు ఎంతో ఇష్టమైన విష్ణుసహస్ర నామం 1000 నామాలతో కూడుకున్న విష్ణుసహస్ర నామంగా ప్రతీతి. భక్తున్ని భగవంతునికి దగ్గరగా చేసి కోరుకున్న కోరికలు తీర్చి మనఃశాంతిని అందించే అతి సులువైన ఖర్చు లేని మార్గంగా విష్ణు సహస్రనామ పఠనాన్ని చెప్పవచ్చు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన వరంగల్ నగరానికి చెందిన విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యులు గిర్మాజీపేటలోని గోవిందాద్రి గోశాలలో సామూహిక పారాయణం లాంఛనంగా ప్రారంభించారు. గోమాతల చెంతన ప్రతి ఏకాదశి రోజున ఉదయం 9గంటలకు సామూహికంగా పారాయణం చేస్తూ స్వామివారి సేవలో సభ్యులు తరిస్తున్నారు. 100 సార్లు విష్ణుసహస్ర నామ పారాయణం చేస్తే ఎంత ఫలితమో ఒక్క ఏకాదశి రోజున పారాయణం చేస్తే అంత ఫలితం దక్కుతుందని, 100 సార్లు ఏకాదశి రోజున పారాయణం చేస్తే ఎంత ఫలితమో ముక్కోటి దేవతలు కొలువైన గోమాతల సన్నిధిలో ఒక్కసారి పారాయణం చేస్తే అంత ఫలితం ఉంటుందని విష్ణుసహస్ర నామం గ్రూప్ సభ్యుల ప్రగాఢ విశ్వాసం. అదేవిధంగా పూరి జగన్నాథుని ఆలయంలో ప్రతినిత్యం పారాయణం చేసే విష్ణుసహస్ర నామంను ప్రత్యక్షంగా ప్రతి రోజు స్వయంగా గోమాత వచ్చి శ్రద్ధగా ఆలకించే విషయం జగమెరిగిన సత్యమే. గోవిందాద్రి గోశాలలో పూజారి లక్ష్మణస్వామి సహకారంతో గర్నెపల్లి సుధాకర్, విష్ణుసహస్ర నామ గ్రూప్ సభ్యుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక వాతావరణంలో ఏకాదశి వేళ ఈ పారాయణం నిర్వహిస్తున్నారు. ప్రతి ఏకాదశి రోజున దాతల సహాయ సహకారాలతో స్వామివారికి నైవేద్యం సమర్పించి దాతల పేరున ప్రసాద వితరణ చేస్తున్నారు. ఈ పారాయణంలో సభ్యులు శార్వాణీ, మాధవి, లావణ్య, శివప్రసాద్, డి.పూర్ణ, వెంకటేశ్వర్లు, బుచ్చన్న, ప్రవీణ్, రామేశ్వర్, హరిప్రసాద్, విజయ్ కుమార్, రవీందర్, రమేష్, అశోక్, శంకర్ లతో పాటు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముందస్తు అడ్మిషన్లు తీసుకుంటున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి




**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తుగా అడ్మిషన్లు, అధిక ఫీజులు వసూళ్లు చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీఎస్ యూ. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహారావు, వరంగల్ జిల్లా అధ్యక్షులు ఆలువా నరేష్ లు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వరంగల్, హనుమకొండ డీఈవో ఆఫీసుల ముందు పీడీఎస్ యూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వరంగల్ డీఈఓ ఎం.జ్ఞానేశ్వర్, హనుమకొండ డీఈఓ ఆఫీసులో సూపరింటెండెంట్ కు ప్రతినిధి బృందంగా అందజేశారు. ఈ సందర్భంగా బి.నరసింహారావు, అలువాల నరేష్ లు మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు వ్యాపార దృక్పథమే ధ్యేయంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ముందస్తు అడ్మిషన్లు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతుంటే సంబంధిత అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టకుండా ఉండటంలో ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలు ఒక స్కూల్ పేరిట పర్మిషన్ తీసుకొని, అదనపు బ్రాంచీలు, అదనపు సెక్షన్లను ఏర్పాటు చేసుకొని, వాటికి టెక్నో, ఈ–టెక్నో, మెడిసిన్, ఐఐటీ ఫౌండేషన్ అంటూ తోక పేర్లు పెట్టుకొని విద్యార్థులను, తల్లిదండ్రులను మోసం చేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్నప్పటికీ సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం అరికట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని విమర్శించారు. ఇప్పటికైనా సంబంధిత విద్యాశాఖ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ముందస్తు అడ్మిషన్ల కు, అధిక ఫీజుల వసూళ్లకు పాల్పడుతున్న విద్యాసంస్థలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ రాష్ట్ర నాయకులు కావ్య, జిల్లా నాయకులు వినయ్, అజహారుద్దీన్, గణేష్, ప్రదీప్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, దామెర :** మండలంలోని కొగిల్వాయి గ్రామంలో మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో భాగంగా నిర్మిస్తున్న మట్టి రోడ్డు పనులను ఎంపీడీవో గజ్జల విమల సోమవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ గ్రామంలోని ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన వారు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. రోడ్డు నిర్మాణం వలన రైతులు పొలాల వద్దకు వెళ్లడానికి ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ శారద, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం



**వరంగల్ వాయిస్, దామెర:** హనుమకొండ జిల్లా దామెర మండలం ఊరుగొండలోని శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం ఉదయం మహాగణపతి పూజ రుద్రాభిషేకం శ్రీ లక్ష్మి గణపతి సత నవగ్రహ మహా మృత్యుంజయ హోమం, శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవం వేద పండితులు నిర్వహించారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమం జరిగింది. మాజీ సర్పంచ్ గోగుల సత్య నారాయణ రెడ్డి, గోగుల రాజిరెడ్డి, పాక్స్ చైర్మన్ బొల్లు రాజిరెడ్డి దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించారు. కాగా, ఈ పూజా కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ విజయ చందర్ రెడ్డి, ఎంపీడీవో గజ్జల విమల ఏపీవో శారద మండల వ్యవసాయ అధికారి రాకేష్, ఏఈఓ అరుణ్, బీజేపీ నేత, ప్రముఖ వైద్యులు డాక్టర్ కాళీ ప్రసాద్ రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు గురజాల శ్రీరామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్ కుమార్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుండెకారి వారి ఇంటి పెళ్లికి ప్రముఖుల హాజరు



**వరంగల్ వాయిస్, దామెర :** గుండెకారి వారి పెళ్లి సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆదివారం హనుమకొండ జిల్లా దామెర మండల కేంద్రంలోని ఏఎన్ఆర్ గార్డెన్స్ లో గుండెకారి అస్మిత–అభిషేక్ ల పెళ్లి అంగరంగ వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రాల సాక్షిగా ఇరువురు ఒక్కటయ్యారు. కాగా, ఈ వేడుకకు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి, పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి, టీపీసీసీ అఫిషియల్ స్పోక్ పర్సన్ అవెలి దామోదర్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, ప్రముఖ సినీ గేయ రచయిత వరంగల్ శ్రీనివాస్, గాయకులు ఇనుగుర్తి మధు, నాయకులు గండు రామకృష్ణ, జాకీర్ అలీ, బిల్లా రమణారెడ్డి, మన్నెం ప్రకాశ్ రెడ్డి, పోలేపాక శ్రీనివాస్, గుండేకారి లతనాగేశ్వర్ రావు, చింతకాని పద్మ రాజన్న తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# దత్త క్షేత్రంలో మహ శివరాత్రి వేడుకలు

## రేపు గిరిజా కళ్యాణం
## 26న రుద్ర హోమం, అభిషేకాలు



**వరంగల్ వాయిస్, ములుగు రోడ్డు :** నగరంలోని శ్రీ గణపతి సచ్చిదానంద వరద దత్త క్షేత్రంలో మహ శివరాత్రి వేడుకలు రెండు రోజులు పాటు అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వరంగల్ దత్త క్షేత్రం ఎక్సక్యూటివ్ ట్రస్టీ వైవీ వామన్ రావు సోమవారం ఒక ప్రకటన లో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు శ్రీ సచ్చిదానాందేశ్వర సదాశివుడు సన్నిధిలో శ్రీ గిరిజా కళ్యాణం జరుగుతుందని, అనంతరం అందరికి భోజనం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బుధవారం ఉదయం 8 గంటల నుంచి సామూహికంగా అభిషేకాలు, సాయంత్రం 6 గంటలకు రుద్ర హోమం, పూర్ణాహుతి, అర్ధరాత్రి లింగోదభవ సమయంలో స్వామి వారికీ విశేష అభిషేకం, సుగంధ, ఫల రస అభిషేకాలు, అలంకరణ, నైవేద్య నివేదన చేయనున్నట్లు తెలిపారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరుగునని వామన్ రావు పేర్కొన్నారు.

# రాధా బాయి చిత్రపటానికి ఘన నివాళి



**వరంగల్ వాయిస్, రఘునాథపల్లి :** మండల కేంద్రానికి చెందిన ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ చీమలపాటి మహేందర్ జి తల్లి దశదినకర్మ సోమవారం జరగగా వారి కుటుంబ సభ్యులను ప్రముఖులు పరామర్శించారు. ఆయన తల్లి రాధా బాయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు... స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, యాదగిరిగుట్ట దేవస్థానం ఏవో భాస్కరరావుతో పాటు జనగామ జిల్లా గ్రంధాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జడ్పీటీసీ లింగాల జగదీష్ చందర్ రెడ్డి, రఘునాథపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోళ్ల రవి, లింగాజీ, మాజీ సర్పంచులు పోకల శివకుమార్ గుప్తా, మహమ్మద్ భాష్మియా, చీమలపాటి మల్లాజీ, తోటకూర రమేష్ యాదవ్, గ్రామ ప్రముఖులు మినుముల యాదవ రెడ్డి, వెంకట్ రెడ్డి, మోహన్ రావు, మాజీ ఎంపీపీ వై.కుమార్ గౌడ్, మరకల వెంకట్ రెడ్డి, భానుజీ తదితరులు హాజరై ఘన నివాళులు అర్పించారు.

# అంబాల ప్రభాకర్‌కు ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు



**వరంగల్ వాయిస్, హైదరాబాద్ :** హైదరాబాద్ జింఖానా గ్రౌండ్ లో ఆదివారం జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్స్ గేమ్స్ పోటీల్లో జమ్మికుంట మండలం మేడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ (ప్రభు)కు గత సంవత్సరం జాతీయ మాస్టర్ అథ్లెటిక్స్ పోటీలలో అత్యంత ప్రతిభను కనబరిచి అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ప్రభు 2025 సంవత్సరంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డును సుప్రీం కోర్టు న్యాయవాది చేతుల మీదుగా అందుకున్నారు. ప్రభును ఈ అవార్డుకు ఎంపిక చేసి, ప్రోత్సహించిన తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.రామారావుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుకు ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు రావడం పట్ల ప్రజా ప్రతినిధులు, అధికారులు క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# మిర్చి, పసుపు రైతులకు మద్దతు ధర చెల్లించాలి



● ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** ప్రభుత్వం మిర్చి , పసుపు రైతులకు మద్దతు ధర చెల్లించకపోవడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. మహబూబాబాద్ జిల్లాలో సోమవారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు స్వాగతం పలుకగా మహబూబాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతి బాపూలే, అంబేద్కర్, విగ్రహాలకు అమరవీరుల స్థూపానికి ఆమె ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేసముద్రం వ్యవసాయ మార్కెట్ లో మిర్చి యార్డ్ ను సందర్శించి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిర్చి క్వింటాల్ కు రూ.25 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ శ్రీ శైలం ఎడమ గట్టు కాలువ సొరంగం మార్గంలో ప్రమాదం జరిగి 8 మంది కార్మికులు చిక్కుకపోతే, ముఖ్యమంత్రి సంఘటనా స్థలాన్ని సందర్శించకుండా, 3 జిల్లాల్లో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మిర్చి పంటకు మద్దతు ధరను పెంచి కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేలా డిల్లీ లో కేంద్ర మంత్రుల వద్ద లాబీయింగ్ చేస్తుంటే. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి నిమ్మకు నిరిరెత్తినట్లుగా వ్యవహరించడం ఆక్షేపనీయమని, పార్టీలకతీతంగా ఢిల్లీ వెళ్లి మిర్చి పసుపు రైతులకు కనీస మద్దతు ధర వచ్చేలా కృషి చేయాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ ద్వారా 199 టీఎంసీ నీటిని అక్రమంగా తీసుకపోయేందుకు చూస్తుంటే సీఎం మిన్నకున్నారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీపీపీ ఫోబియో పట్టుకుందని, మైక్ పట్టుకుంటే కేసీఆర్ విమర్శిస్తున్నారని, 10 పర్సంటేజ్ లు లేనిది ఏ పని కావడం లేదని, మహిళలకు రూ.2500 ఇవ్వడం లేదని విమర్శించారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని ఆహ్వానిస్తామని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహబూబాబాద్ ను జిల్లాగా ఏర్పాటు చేసి మెడికల్, ఇంజినీరింగ్ కళాశాలలు ఏర్పాటు చేశారని, జిల్లా అభివృద్ధికి రూ.300 కోట్లు కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం నిధులను విడుదల చేయకపోవడంతో పనులన్నీ మధ్య లోనే ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో అధికార కాంగ్రెస్, బీజేపీలను ఓడించడమే తమ ధ్యేయమని బీసీ అభ్యర్థులకే తమ మద్దతని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, తక్కెలపల్లి రవీందర్ రావు, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రెడ్యానాయక్, చంద్రావతి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి




➲ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్– ఖమ్మం– నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సంబంధించి ఈ నెల 27న చేపట్టనున్న పోలింగ్ ప్రక్రియపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలిసి వరంగల్– ఖమ్మం –నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల విధులకు నియమించబడిన పిఓ,ఏపిఓ, సూక్ష్మ పరిశీలకుల రెండవ శిక్షణ కార్యక్రమానికి హాజరై పలు సూచనలు చేశారు. శిక్షణ తరగతులను చక్కగా ఆకళింపు చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై అవగాహన ఏర్పర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా పోలింగ్ డే సందర్భంగా పీఓలు, ఏపీఓలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, నిర్వర్తించాల్సిన బాధ్యతల గురించి మాస్టర్ ట్రైనర్ శ్రీనివాస్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా క్షుణ్ణంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి డీఆర్ఓ విజయలక్ష్మి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి, ట్రైనింగ్ నోడల్ అధికారి బాలకృష్ణ, సూపరిండెంట్ రంజిత్, ఎన్నికల శిక్షకులు, పీఓలు, ఓపీఓలు తదితరులు పాల్గొన్నారు.

# రుద్రేశ్వరాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు

■ ఈనెల 25 నుంచి మార్చి 1 వరకు వేడుకలు



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఈ నెల 25 నుంచి మార్చ్ 1 వరకు రుద్రేశ్వర స్వామి వారి చారిత్రాత్మక వేయ్యి స్తంభాల దేవాలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ తెలిపారు. సోమవారం హనుమకొండలోని వేయ్యి స్తంభాల దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గంగు ఉపేంద్ర శర్మ మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి మార్చి 1 వరకు రుద్రేశ్వర స్వామి వారి వేయ్యి స్తంభాల దేవాలయంలో మహా శివరాత్రి సందర్భంగా 5 రోజుల పాటు స్వామి వారికి ప్రత్యేక పూజలు, రుద్రాభిషేకాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 25న ఉదయం సుప్రభాతం, గణపతి పూజ, 26న సామూహిక రుద్రాభిషేకాలు, నిత్య నిధి, హోమనము, రుద్రేశ్వర స్వామి వారి కళ్యాణోత్సవం 27న సుప్రభాతం, గణపతి పూజ, నాగవెల్లి 28న అన్నపూజ, మార్చి1న స్వామి వారికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, అలాగే ఆంజనేయ స్వామి వారికి చందనోత్సవం, ఆకుపూజా, పూర్ణహుతి, మహాపు స్వర్చనాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ఆలయంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహా శివరాత్రికి అన్ని ఏర్పాట్లు చేతున్నామని వీఐపీలకు ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే, విద్యుత్, వైద్య శిబిరం, నీటి సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ అనిల్ కుమార్, గట్టు మహేష్ బాబు, చోల్లేటి కృష్ణమా చారి, మధుకర్, అర్చకులు ప్రణవ్, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్ల యజమానులతో సమావేశం



**వరంగల్ వాయిస్, దామెర :** మండల కేంద్రంలో సోమవారం ఉపాధి హామీ పథకంలో నిర్మిస్తున్న పశువుల షెడ్ల యజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గజ్జల విమల హాజరై మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పశువుల షెడ్ల నిర్మాణ రైతులు మార్చి 15లోగా పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం రైతులు షెడ్లను ఏ విధంగా నిర్మించుకోవాలో ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బంది రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శారద, ఉపాధి హామీ సిబ్బంది, పశువుల షెడ్ల నిర్మాణ రైతులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి సమ్మేళన ఆహ్వానం



**వరంగల్ వాయిస్, నడికూడ :** మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈనెల 26న హనుమకొండ పట్టణంలోని హయగ్రీవచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ మహాశివరాత్రి సమ్మేళనానికి రావలసిందిగా ఆహ్వాన పత్రికను బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు చంద్రమౌళికి బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు దురిశెట్టి వెంకటేష్ అందించారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆదేశాల మేరకు మహాశివరాత్రి ఉత్సవాల ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనానికి రావలసిందిగా కోరారు.

## గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం

**ఆరు గడ్డివాములు దగ్ధం**

**పట్టించుకోని పంచాయతీ సెక్రెటరీ**



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మరిపెడ మండలం తండ ధర్మారం గ్రామ పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో ఆరు గడ్డివాములు దగ్ధమయ్యాయి. గ్రామ పంచాయతీ సిబ్బంది రోడ్లు క్లీన్ చేసి చెత్తకు నిప్పంటించి వెళ్ళిపోవడంతో ఆ నిప్పురవ్వలు పక్కనే ఉన్న గడ్డివాములపై పడి ఆరు గడ్డివాములు కాలి బూడిదయ్యాయి. గడ్డివాములు కాలుతున్న సమయంలో పంచాయతీ సెక్రెటరీకి స్థానికుడు ఫోన్ చేయడంతో మీటింగ్ లో బిజీగా ఉన్నానని ఫోన్ పెట్టేశాడు. నష్టపోయిన బాధిత రైతులు గుగులోతు భగవాన్, గుగులోతు పరుశురాం, గుగులోతు దేవేందర్, గుగులోతు వసంత్ లబోదిబోమంటున్నారు.

# కేంద్ర బడ్జెట్ కార్మిక, ప్రజావ్యతిరేకం




**వరంగల్ వాయిస్, వరంగల్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు వ్యతిరేకంగా పోచమ్మ మైదాన్ రత్న హోటల్ లో సీఐటీయూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సదస్సుకు ఎం.సాగర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి మాట్లాడుతూ ఫిబ్రవరి 1న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ తో బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరి మరోసారి వెల్లడైందన్నారు. దేశంలో ఉన్న సామాన్య ప్రజలపై, కార్మిక వర్గంపై అనేక భారాలు మోపుతూ కార్పొరేట్ సంస్థలకు ఊడిగం చేసేలా ఉందన్నారు. మోడీ సర్కార్ కార్మిక కర్షక రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ పోరాడాలని పిలుపునిచ్చారు. 2025 –26 సంవత్సరానికి రూ.50. 66 లక్షల కోట్లతో కేంద్ర బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. బడ్జెట్ లోటును పూడ్చుకునేందుకు ప్రభుత్వ రంగ సంస్థల్లోని 47వేల కోట్ల విలువచేసే వాటాలను అమ్మేయాలని ప్రతిపాదించారు. మోడీ నయా ఉదారవాదంతో కార్మికుల నిజ వేతనాలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో అధికంగా పడిపోయాయన్నారు. ఎకనామిక్ సర్వే ప్రకారం 2017–18లో కార్మికుల వేతనాలు 9,454 ఉండగా నేడు తగ్గి 8,594 దిగజారాయన్నారు. ఈ బడ్జెట్ లో కార్మిక వర్గానికి నెలకు రూ.26 వేలు కనీస వేతనం ఇవ్వాలని, సుదీర్ఘకాలంగా డిమాండ్ చేస్తున్న అవేమీ పట్టించుకోకుండా కార్మిక వ్యతిరేక చర్యలు తీసుకుంటూ ఎంతో పోరాటం చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్లను ముందుకు తీసుకొచ్చిందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి అభివృద్ధి చేస్తామని ఫోజులు కొట్టి బడ్జెట్ లో రాష్ట్రానికి మొండి చూపారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మచారి, రతన్ గౌడ్, డి.రాజు, సదానందం, శంకర్, రాఘవరెడ్డి, బి.రమేష్, నరేష్, యాదగిరి, శ్రీనివాస్, ఎండీ సలీం, సంపత్, మారయ్య, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## మగ్గాలకు జియో ట్యాగ్ వేయాలి



**వరంగల్ వాయిస్, వరంగల్ :** రాష్ట్రవ్యాప్తంగా జియోట్యాగ్ లేని మగ్గాలన్నింటికి జియోట్యాగ్ వేసి నేతన్నలందరికీ, అనుబంధ కార్మికులకు నేతన్న పొదుపు పథకం (త్రిఫ్ట్) వర్తింపజేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత అభయ హస్తం అమలును వేగవంతం చేసి అర్హత కలిగిన నిజమైన చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. గత 12 ఏళ్లుగా చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించనందున సహకార వ్యవస్థ నిర్వీర్యమైందని, ఈ ప్రభుత్వం కూడ ఎన్నికలు నిర్వహిస్తామని పదేపదే ప్రకటిస్తూనే మరోవైపు మాటిమాటికి వాయిదా వేయడంలో అంతర్యమేమిటన్నారు. సహకార వ్యవస్థను కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే కాలయాపన చేయకుండా చేనేత సహకార సంఘాలకు, టెస్కోకు ఎన్నికలు నిర్వహించాలన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలంటి ఏమి కొనలేని తినలేని పరిస్థితులలో చేనేత కుటుంబాల వారు కడు దుర్భరంగా బతుకులు వెళ్లదీస్తున్నారని, దీనిని దృష్టిలో పెట్టుకొని పెరిగిన ధరలకు అనుగుణంగా చేనేత కార్మికుల కూలీ రేట్లు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. చేనేత రుణాలను మాఫీ చేస్తామన్న వాగ్దానం నేటికి నెరవేరలేదని వెంటనే నేతన్నల అన్ని రకాల రుణాలు మాఫీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన ఆల్ ఇండియా హ్యాండ్లూమ్ బోర్డు తదితర సంస్థలను పునరుద్ధరించాలని, కేంద్ర బడ్జెట్ ని సవరించి చేనేత పరిరక్షణ కార్మికుల సంక్షేమానికి అభివృద్ధి కోసం చేనేత రంగానికి రూ.5000 కోట్ల నిధులు కేటాయించాలని, చేనేతపై జీఎస్టీ రద్దు చేయాలని వెంకట్రాములు డిమాండ్ చేశారు.

## టీచర్ ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించాలి

**వరంగల్ వాయిస్, మహాదేవపూర్ :** ఐటీ, పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, యువ నాయకుడు దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఉమ్మడి మెదక్–నిజామాబాద్– అదిలాబాద్–కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి, ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డికి మద్దతుగా కాళేశ్వరంలో పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. పట్టుభద్రులను కలిసి డాక్టర్ వుట్కూరు నరేందర్ రెడ్డికి మొదటి(1) ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం మాజీ ఎంపీటీసీ రేవెల్లి మమత నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధానకార్యదర్శి కామిడి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు గందెసిరి సత్యనారాయణ, మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మెంగాని అశోక్, జిల్లా గ్రామం శాఖ ఉపాధ్యక్షుడు షేక్ బాబా, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ షకీల్, గంధేసిరి మధుసూదన్, తునూరి సంతోష్, ఎస్డీ ఇమ్రాన్, కావేరి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి




■ ఆర్డీఓ డాక్టరు కె.నారాయణ

**వరంగల్ వాయిస్, పరకాల :** రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాలననుసరించి సోమవారం పరకాల మండల పరిధిలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉత్తీర్ణత, వ్యక్తిత్వ వికాసంపై టీజీడబ్ల్యూఆర్ఐఈఎస్ పాఠశాలలో కార్యక్రమం ప్రిన్సిపాల్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ డాక్టరు కె.నారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించి, తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత మోటివేటర్ దిలీప్ కుమార్ దాదాపు 2 గంటల పాటు విద్యార్థులకు చదవడం, జ్ఞాపక శక్తి పెంచుకోవడం, పరీక్షలు రాయడంలో మెలకువలపై వివరించారు. ఈ కార్యక్రమంలో మరో అథిది మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం నిర్ణయించుకుని దాన్ని చేరుకునే విధంగా కృషి చేయాలన్నారు. తహసీల్దారు విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సంతోషిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎస్ రమాదేవి, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల పరకాల బాలుర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్ మధు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కెనాల్ పనుల పరిశీలన



**వరంగల్ వాయిస్, లింగాలఘనపురం :** లింగాల గణపురం మండలానికి సంబంధించిన అశ్వరావు పెల్లి కుడి కాలువ 15ఎల్ నుంచి 20ఎల్ వరకు నెల్లుట్ల బైపాస్ నుంచి జీడికల్ గ్రామం వరకు వరుసగా 16,18, 20 ఎల్ కాలువ పనులను మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరితో పాటుగా మాజీ జడ్పీటీసీ సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఆయా గ్రామాల రైతులతో చర్చించి కాల్వ ద్వారా నీళ్లు ఇచ్చే విధంగా పనులు కొనసాగించాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులకు సూచించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు, జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరు శివకుమార్, పార్టీ శ్రేణులు, మాజీ ప్రజాప్రతినిధులు, సంబంధిత కాంట్రాక్టర్, రైతులు ఉన్నారు.

## కోటగుళ్లు ఆలయానికి నూనె వితరణ



**వరంగల్ వాయిస్, గణపురం :** కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ల దేవాలయానికి గణపురం మండల కేంద్రానికి చెందిన నారగాని కవిత రవీందర్ గౌడ్ దంపతులు సోమవారం పర్వదినం సందర్భంగా నూనె క్యాన్ ను అందజేశారు. ఈ సందర్భంగా స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయానికి నూనె క్యాన్ అందజేసిన రవీందర్–కవిత దంపతులకు కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

## బంగారమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**వరంగల్ వాయిస్, పరకాల :** సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ కార్యదర్శి డాక్టర్ పల్లెపాడు దామోదర్ తల్లి బంగారమ్మ శనివారం మృతిచెందగా సోమవారం హనుమకొండలోని వారి నివాసంలో ఆమె కుటుంబసభ్యులను పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బంగారమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంట పరామర్శించిన వారిలో బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, గురిజపల్లి ప్రకాష్ రావు, లేతాకుల సంజీవ రెడ్డి, చింతిరెడ్డి మధుసూదన్ రెడ్డి, పోలీస్ ధర్మారావు, పుంద్రు జైపాల్ రెడ్డి, అంకతి నాగేశ్వర్ రావు, సుంకరి శివ, దుబాసి నవీన్ తదితరులు ఉన్నారు.

## అదుపుతప్పి కారు బోల్తా

### కాంగ్రెస్ నాయకులకు గాయాలు



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మాజీ చైర్మన్ వాగులోత్ వీరన్న, మాజీ జడ్పీటీసీ గొర్ల సత్తిరెడ్డి, సీపీఎం నాయకులు జక్కుల వెంకటేశ్వర్లు, ఎర్ర శ్రీనివాస్ ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఇందులో ప్రయాణిస్తున్న నాలుగురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. మహబూబాబాద్ సమీపంలోని అమనగల్ ప్రాంతంలో జరిగిన ఓ కార్యక్రమానికి హాజరై తిరుగు ప్రయాణమైన వీరు డోర్నకల్ పట్టణ శివారులోని చాపలతండాకు చేరుకోగానే కారు అదుపుతప్పి పొలాల్లోకి దూసుకోపోయింది.

## ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర వైస్ చైర్మన్‌గా నత్తి కొర్నేల్



**వరంగల్ వాయిస్, ఆత్మకూర్ :** ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ గా ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన నత్తి కొర్నేల్ నియమితులయ్యారు. ఈ మేరకు ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా కొర్నేల్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు పూర్తిస్థాయిలో అమలుకై ఏర్పడిన జాయింట్ ఆక్షన్ కమిటీలో తనకు రాష్ట్ర వైస్ చైర్మన్ గా నియమించినందుకు గాను నేషనల్ చైర్మన్ డాక్టర్ మామిడి అశోక్, రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ కేంద్ర సర్వీస్ లైన ఐఏఎస్, ఐపీఎస్ లలో అమలు జరిగేలా కేంద్రంలోని ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. అలాగే కేంద్ర పాలిత ప్రాంతాల్లో అమలు, అన్ని ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రైవేట్ సంస్థల్లో ఎస్సీ ఏబీసీడీడి వర్గీకరణ పారదర్శకంగా అమలుకై కృషి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తామన్నారు అన్ని రాష్ట్రాల్లో అమలుకై కృషి జరగాలన్నారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడానికే పోటీలు



**వరంగల్ వాయిస్, నడికూడ :** విద్యార్థుల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి వారిలో సమైక్య భావాన్ని నింపడానికి ప్రతిభ పోటీలు ఉపకరిస్తాయని నడికూడ మండల విద్యాశాఖ అధికారి కె.హనుమంతరావు తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పఠన, లిఖిత, గణిత విషయాలలో విద్యార్థులకు ప్రతిభ పోటీలను నిర్వహించారు. మండల స్థాయిలో నడికూడ, రాయపర్తి కాంప్లెక్స్ ల పరిధిలోని అన్ని పాఠశాల విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, ఉపాధ్యాయులకు టీఎల్ఎం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు నడికూడ తహసిల్దార్ జి.నాగరాజు, సీఐ క్రాంతి కుమార్, ఎంపీడీవో చేతన్ రెడ్డి, టీఎల్ఎం మేళాను తిలకించి ప్రశంసించారు. పోటీలకు ముఖ్యఅతిథిగా ఏఎపీసీ చైర్మన్ స్రవంతి, జడ్పీహెచ్ఎస్ రాయపర్తి ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల స్వామి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో దొంతుల శ్రీనివాస్, శివ చేతన్, జయ, సుమలత, శ్రావణ్, శ్రీనివాస్ రెడ్డి వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రికి వైద్య శిబిరాల ఏర్పాటు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ జి మురళీధర్ ఆదేశానుసారం మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు ఎలాంటి ఆసౌకార్యాలు కలగకుండా వైద్య పరంగా తీసుకోవలసిన ముందు జాగ్రత్తల గురించి కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారులతో, సిబ్బందితో ప్రోగ్రాం అధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ సుధీర్ రెడ్డి డాక్టర్ నాగేశ్వరరావు డాక్టర్ సారంగం, డాక్టర్ విజయ్, డాక్టర్ శ్రవణ్ మాట్లాడుతూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పక్షాన నాలుగు ప్రదేశాలలో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు అవి కురవి వీరభద్ర స్వామి ఆలయం ఎగ్జిట్ గేటు వద్ద ప్రధాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా కళ్యాణ మండపం ఉపకేంద్రం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతీ ప్రథమ చికిత్స కేంద్రాలలో ఉదయం ఎనిమిది గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఒక టీం రాత్రి 8 గంటల నుంచి మరుసటి రోజు ఉదయం 8 గంటల వరకు ఇంకొక టీం రెండు విడతలుగా 64 మంది సిబ్బందికి డ్యూటీలు వేయడం జరిగిందన్నారు. వీటి పర్యవేక్షణకై ప్రోగ్రాం అధికారులను క్యాంప్ ఇంచార్జి ఆఫీసర్లుగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కురవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వీరాజిత, డిప్యూటీ మాస్ మీడియా అధికారి ప్రసాద్, హెల్త్ ఎడ్యుకేటర్ కెవి రాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, సీహెచ్ ఓ శ్రీహరి, ఎంపీహెచ్ఈఓ ఎండీ గౌస్, పీడీఎంవోలు, ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురవి జాతరకు ప్రత్యేక బస్సులు



**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** మహాశివరాత్రి సందర్భంగా కురవి వీరభద్ర స్వామి జాతరకు మహబూబాబాద్ డిపో నుంచి ప్రత్యేక బస్సులను కురవికి నడుతున్నట్లు డిపో మేనేజర్ ఎం.శివప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 5 గంటల నుంచి ప్రత్యేక బస్సులను గురువారం వరకు నడుపుతున్నామన్నారు. ఈ ప్రత్యేక బస్సులలో మహబూబాబాద్ నుంచి కురవికి పెద్దలకు టికెట్టు ధర రూ.30, పిల్లలకు రూ.20 నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక బస్సులు మహబూబాబాద్ బస్ స్టేషన్ నుంచి, తొర్రూరు బస్టాండు ప్రాంతం నుంచి, రైల్వే స్టేషన్ ప్రాంతం నుంచి, కురవి గేట్ ప్రాంతం నుంచి నడపబడునన్నారు. మరిపెడ బంగ్లా నుంచి కూడా కురవి జాతరకు రెండు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బంగ్లా నుంచి కురవికి పెద్దలకు రూ.40, పిల్లలకు రూ.30 టికెట్ ధరలు నిర్ణయించారు. ఇవే కాకుండా ఖమ్మం, సూర్యాపేట రూట్ లోనడుచు ప్రతి పల్లె వెలుగు బస్సు కూడా కురవి జాతర ప్రయాణికులను ఎక్కించుకొని నడపబడునని డిపో మేనేజర్ శివప్రసాద్ తెలియజేశారు. ఈ సదవకాశాన్ని ప్రజలు, ప్రయాణికులు వినియోగించుకుని కురవి శ్రీ వీరభద్ర స్వామి ఆశీస్సులు పొంది డిపో అభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి



### ➲ టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ వర్కింగ్ న్యూస్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ఎదురుగా నిరసన కార్యక్రమం చేపట్టి హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా జర్నలిస్టుల సమస్యలు గత ప్రభుత్వంతో పాటు ప్రస్తుత ప్రభుత్వం కూడా పరిష్కరించడం లేదని ఇప్పటికైనా మా ప్రధాన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యల్లో ముఖ్యంగా ఇండ్ల స్థలాల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో సర్కారు రివ్యూ పిటిషన్ వేసి వాదనలు చేయాలని, జర్నలిస్టులకు అనుకూలంగా తీర్పు వచ్చేలా చర్యలు తీసుకోవాలని లేకపోతే కొత్త విధానం ద్వారానైనా స్థలాలు కేటాయించాలని కోరారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా అమలయ్యే విధంగా చొరవ చూపాలన్నారు. కొత్త అక్రిడేషన్ కార్డులు ఇవ్వడంలో మీడియా అకాడమీ విఫలమైందని విమర్శించారు. ఇప్పటికే రెండుసార్లు వాయిదా పడిందని, ఇప్పటికైనా వెంటనే కొత్త అక్రిడేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాల మాదిరిగా రిటైర్ అయిన జర్నలిస్టులకు పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, హనుమకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టీవీ రాజు గౌడ్, పి.గోపాల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఐలయ్య, డెస్క్ జర్నలిస్టుల ఫోరం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు సీహెచ్ సోమ నరసయ్య, కె.అశోక్, ఎల్.రఘుపతి, కార్యవర్గ సభ్యులు మండరాజేష్, ఇసంపల్లి రమేష్, సుమన్, రాజేందర్ పాల్గొన్నారు.



# రాజాసాబ్‌లో నా పాత్ర ఎంతో స్పెషల్

## ప్రభాష్‌కు నేను పెద్ద ఫ్యాన్ : మాళవిక మోహనన్



కొత్త పరిశ్రమ, కొత్త భాష అనగానే కాస్త కంగారు పడ్డా. అయితే.. నిదానంగా అలవాటు పడ్డా. కొత్త నగరంలో కొత్త సంస్కృతిని ఆకళింపు చేసుకున్నా. ముఖ్యంగా తెలుగు భాషపై ఇష్టం, ఆసక్తి రెండూ పెరిగాయి. ఆ పదాలు పలికే విధానం, శబ్దం నాకు నచ్చాయి.' అంటున్నది కేరళ కుట్టి మాళవిక మోహనన్. రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో ప్రభాస్ 'ది రాజాసాబ్' గురించి ఆమె మాట్లాడిరది. అందులో తన పాత్ర గురించీ, అనుభవాల గురించి ఆసక్తికరంగా వెల్లడిరచింది. ''ది రాజాసాబ్' హారర్ కామెడీ మూవీ. ఇప్పటివరకూ నేను చేయని జోనర్. చాలా సినిమాల్లో హీరో పాత్ర ఎదిగే కొద్దీ స్త్రీ పాత్ర తగ్గిపోతూవుంటుంది. కానీ 'ది రాజాసాబ్'లో అలాకాదు. ఇందులో ఆద్యంతం నా పాత్ర బలమైనదే. అద్భుతమైన సన్నివేశాల్లో నటించాను. 'బాహుబలి' నుంచి ప్రభాస్‌కి నేను పెద్ద ఫ్యాన్. ఆయనతో కలిసి పనిచేయాలని కలలు కన్నా. సెట్‌లో ఆయన్ను చూసి ఆశ్చర్యపోయా. అంతపెద్ద స్టార్ చాలా నార్మల్‌గా ఉంటారు. సపోర్టివ్ కూడా. ఆయన ఉన్న ప్రదేశాన్నంతా కంఫర్టబుల్‌గా మార్చేస్తారు. మనతో సరదాగా గడుపుతారు. సెట్‌లో ఉన్న టీమ్ మొత్తానికీ మంచి ఫుడ్‌ని పంపిస్తారు. దగ్గరుండి బిర్యాని తినిపిస్తారు.. కామెడీ టైమింగ్‌తో నవ్విస్తారు. నిజంగా ప్రభాస్ చాలా స్వీట్.' అంటూ తెగ పొగిడేసింది మాళవిక మోహనన్.



## ఢల్లీలో రామ్‌చరణ్ షూటింగ్

### బర్త్‌డే సందర్భంగా టీజర్‌కు ప్లాన్

రామ్‌చరణ్ దర్శకుడు బుచ్చిబాబు సానా కలయికలో ఓ స్పోర్ట్స్ డ్రామా సినిమా రూపొందుతున్న సంగతి తెలిసిందే. జాన్వీ కపూర్ కథానాయిక. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా తాజాగా హైదరాబాద్‌లో ఓ కీలక షెడ్యూల్ పూర్తి చేసుకున్నట్లు తెలిసింది. కాగా, తదుపరి షెడ్యూల్ మార్చి తొలి వారం నుంచి ఢల్లీలో మొదలు కానుందని సమాచారం. ఆ షెడ్యూల్‌లో రామ్‌చరణ్‌తో పాటు ప్రధాన తారాగణంపై కుస్తీ నేపథ్య సన్నివేశాలు చిత్రీకరించనున్నట్లు తెలుస్తోంది. చరణ్ దీంట్లో అందర్నీ ఆశ్చర్యపరిచేలా ఓ కొత్త క్యారెక్టరైజేషన్‌లో కనిపించనున్నారు. ఈ సినిమాకు 'పెద్ది' అనే పేరుతో పాటు మరో రెండు టైటిల్స్ పరిశీలనలో ఉన్నాయని తెలుస్తోంది. మార్చి 27న రామ్‌చరణ్ పుట్టినరోజు సందర్భంగా టైటిల్ టీజర్ విడుదలయ్యే అవకాశముంది.

# మొన్న బాబాయ్.. నేడు అబ్బాయ్‌తో..

ప్రశాంత్‌నీల్ డైరెక్షన్‌లో ఊర్వశీ రౌతేలా ప్రత్యేక పాత్ర

గత కొద్ది రోజులుగా బాలీవుడ్ భామ ఊర్వశీ రౌతేలా పేరు మీడియాలో మారు మ్రోగిపోతోంది. నిజానికి ఊర్వశీ రౌతేలా టాలీవుడ్ లోకి 2023లో అడుగు పెట్టిన ఏడాదే 'వాల్తేర్ వీరయ్య'తో పాటు 'ఏజెంట్', 'బ్రో' , 'స్కంద' మూవీస్ లో స్పెషల్ సాంగ్ లో నర్తించి భారీ ఎత్తున సందడి చేసేసింది. అయితే అప్పటికే ఆమె 'బ్లాక్ రోజ్' అనే ద్విభాషా చిత్రం (తెలుగు, హిందీ)లో హీరోయిన్ గా నటించింది కానీ అదింకా విడుదలకు నోచుకోలేదు. ఇక బాలకృష్ణ సరసన ఏ ముహూర్తాన ఊర్వశీ రౌతేలా 'డాకు మహరాజ్'లో నటించిందో కానీ ఆమె ప్రతి కదలిక అందరి దృష్టినీ విశేషంగా ఆకర్షించింది. ఆమెతో కలిసి బాలకృష్ణ వేసి స్టెప్పులు సోషల్ మీడియాలో పాజిటివ్ గానూ నెగెటివ్ గానూ కూడా వైరల్ అయ్యాయి. దానికి తోడు ఇటీవల ఈ సినిమా నెట్ ఫ్లిక్స్ లో స్ట్రీమింగ్ కాగానే... ఆమె సన్నివేశాలను, పాటను తొలగించారనే ప్రచారం జరిగిపోయింది. కానీ అందులో నిజం లేదని తెలిసింది. అయితే... ఓటీటీలో వివిధ భాషల్లో స్ట్రీమింగ్ కాగానే ప్రేక్షకులు బ్రహ్మ రథం పట్టేస్తున్నారు. ఇది చాలదన్నట్టుగా ఇప్పుడు ఈ అందాల ముద్దుగుమ్మ జూనియర్ ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీలోనూ ఓ కీలక పాత్ర పోషించబోతోందనే వార్త ఫిల్మ్ సర్కిల్స్ లో చక్కర్లు కొడుతోంది. ఇటీవలే ఈ సినిమా షూటింగ్ ను దర్శకుడు ప్రశాంత్ నీల్ మొదలెట్టాడు. అందులో ఊర్వశీ నటిస్తోందని, వచ్చే షెడ్యూల్ లో ఆమె జాయిన్ అవుతుందని అంటున్నారు. ప్రస్తుతం రామోజీ ఫిల్మ్ సిటీలో ఓల్ట్ కోల్ కతా బ్యాక్ డ్రాప్ లో కొన్ని సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. ఈ పీరియాడిక్ యాక్షన్ మాస్ మూవీలో ఎన్టీయార్ సరసన రుక్మిణీ వసంత్ నటిస్తోంది. అలానే మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. వచ్చే యేడాది జనవరి 9న రాబోతున్న ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. విశేషం ఏమంటే... 'వాల్తేర్ వీరయ్య, డాకు మహారాజ్' తర్వాత ఊర్వశీ రౌతేలాకు ఇది మూడో సంక్రాంతి మూవీ అవుతుంది.



# ఒకేసారి రెండు భాషాల్లో..

## యశ్‌కు మరో రికార్డు



కేజీఎఫ్ ఫ్రాంఛైజీ తర్వాత కన్నడ స్టార్ హీరో యశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాజెక్ట్ టాక్సిక్. పాపులర్ యాక్టర్ కమ్ డైరెక్టర్ గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహిస్తున్నారు. ట్యాగ్‌లైన్‌తో వస్తోన్న ఈ చిత్రాన్ని కేవీఎన్ ప్రొడక్షన్స్‌పై వెంకట్ కే నారాయణ తెరకెక్కిస్తున్నారు. యశ్ 19వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తోంది. ఈ మూవీని ఒకేసారి రెండు భాషల్లో షూట్ చేయనున్నారు. టాక్సిక్‌ను కన్నడ, ఇంగ్లీష్ భాషల్లో చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో ఒకేసారి రెండు భాషల్లో తెరకెక్కుతున్న ఇండియన్ మూవీగా నిలువనుంది టాక్సిక్. యశ్ ఇమేజ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈ చిత్రాన్ని హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ చేయనున్నట్టు ప్రకటించారు మేకర్స్. ఈ చిత్రంలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. లేడీ సూపర్ స్టార్ నయనతార, బాలీవుడ్ నటి హ్యూమా ఖురేషి, తారా సుటారియా కీలక పాత్రలు పోషిస్తున్నారు. బ్రదర్–సిస్టర్ కథతో 1970స్ గోవా, కర్ణాటక బ్యాక్ డ్రాప్‌లో ఈ సినిమా సాగనుందని ఇన్‌సైడ్ టాక్. కేజీఎఫ్ ఫ్రాంఛైజీ లాంటి గ్లోబల్ బ్లాక్ బస్టర్ ప్రాజెక్టు తర్వాత యశ్ కాంపౌండ్ నుంచి వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే నెలకొన్నాయి. ఇప్పటికే మేకర్స్ వింటేజ్ టాక్సీ, రౌండప్ క్యాప్ పెట్టుకున్న యశ్ ప్రీ లుక్ విడుదల చేయగా సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

## బాలీవుడ్‌లో స్త్రీ పాత్రలకు తక్కువ ప్రాధాన్యత

డైరెక్టర్ అనురాజ్ బసు దర్శకత్వం వహించిన గ్యాంగ్ స్టర్ చిత్రంతో కంగనా బాలీవుడ్ తెరంగేట్రం చేసింది. ఇందులో ఆమె నటనకు ప్రసంసలు అందుకుంది. ఆ తర్వాత ఫ్యాషన్ సినిమాతో సూపర్ హిట్ ఖాతాలో వేసుకుంది. ఈ చిత్రానికి ఉత్తమ సహాయ నటిగా జాతీయ అవార్డు అందుకుంది. హిందీలో క్వీన్, మణికర్ణక, తను వెట్స్ మను వంటి చిత్రాలతో స్టార్ డమ్ అందుకుంది. తెలుగులో ప్రభాస్ నటించిన ఏక్ నిరంజన్ చిత్రంలో నటించింది కంగనా. ఈ మూవీతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యింది. ఆమె నటించిన తను వెడ్స్ మను సినిమా రూ.100 కోట్లు దాటిన తొలి హీరోయిన్ సెంట్రిక్ సినిమాగా నిలిచింది. తాజాగా బాలీవుడ్ పై షాకింగ్ కామెంట్స్ చేసింది కంగనా. బాలీవుడ్ సినిమాల్లో వివాహబంధాన్ని తప్పుగా చూపిస్తున్నారని ఆమె అన్నారు. అంతే కాదు బాలీవుడ్ సినిమాల్లో స్త్రీల విలువను తగ్గించే సందర్భాలెన్నో చూశాను అని కంగనా సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.



WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net

వరంగల్ వాయిస్ Evening Daily

GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet

సోమవారం, ఫిబ్రవరి 24, 2025

# ఘనంగా శివపార్వతుల కళ్యాణం

- **శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో ఉత్సవాలు**
- **శివరాత్రిని పురస్కరించుకొని ముందస్తు వేడుకలు**

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** నగరంలోని 29వ డివిజన్ పాపయ్యపేటలో ఉన్న శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానం శివ పంచాయతన క్షేత్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం ఉదయం 11.46 గంటలకు ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి చేతుల మీదుగా శ్రీ శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం సుమారు 900 మందికి అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది నవీన్, ప్రశాంత్, స్థానిక పెద్దలు శ్రీరాముల సురేష్, గుండు కళ్యాణ్, గుండు కిరణ్, మాడిశెట్టి రాజు, వాసం రజిత రమేశ్, రాచర్ల సమ్మయ్య, పెద్ది కుమారస్వామి, కూరగాయల రాజు, రాముల బుచ్చిరాజు, గుండు కేదారి, రాముల దుర్గా భవాని, దుబ్యాల కృష్ణ, సింగారపు చిన్న, శివ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

### పూజా కార్యక్రమాలు..

మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివ పంచాయతన క్షేత్రంలో నాలుగు రోజుల పాటు నిర్వహించనున్న పూజా కార్యక్రమాలను ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి, ఈవో శేషు భారతి వివరించారు. మంగళవారం ఉదయం శ్రీ వల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అభిషేకాలు అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. బుధవారం మహా శివరాత్రి సందర్భంగా ఉదయం నాలుగు గంటలకు శ్రీ స్వామివారికి విశేష ఫల పుష్పాభిషేకాలు, సాయంత్రం ఆరు గంటలకు ఫల, పుష్ప అలంకరణలో శ్రీ స్వామివారి దర్శనం ఉంటుందన్నారు. అదేవిధంగా రాత్రి 12 గంటలకు లింగోద్భవ సమయంలో మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. గురువారం ఉదయం పదిన్నర గంటలకు శ్రీ స్వామివారికి అన్న పూజా కార్యక్రమం నిర్వహించి ప్రసాద వితరణ చేయనున్నట్లు ప్రకటించారు.



### దాతలు సహకరించాలి..

శివ పంచాయతన క్షేత్రంలో త్వరలోనే స్వామి వారి కళ్యాణ మండపం నిర్మించనున్నట్లు ఆలయ పూజారి కక్కిరేణి కృష్ణమూర్తి తెలిపారు. కళ్యాణ మండప నిర్మాణానికి ఇప్పటికే అనుమతులు అభించాయన్నారు. దాతలు ధన, కనక, వస్తు రూపేన తమ వంతు సహాయ సహకారాలు అందించి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. మీరు చెల్లించే ప్రతి పైసాకు రసీదు ఇవ్వనున్నట్లు ఆయన వెల్లడించారు.

# మావోయిస్టు పార్టీ డీవీసీఎం లొంగుబాటు

- **పద్మకు రివార్డ్ అందించిన ఎస్పీ శబరీష్**

**వరంగల్ వాయిస్, ములుగు :** ములుగు జిల్లా పోలీసుల ఎదుట నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ డివిజనల్ కమిటీ సభ్యురాలు పుల్సం పద్మ అలియాస్ ఊరే అలియాస్ గంగక్క లొంగిపోయారు. డీకేఎస్ జడ్సీలో డివిజనల్ కమిటీ సభ్యురాలిగా (డీవీసీఎం) పనిచేసిన ఈమె ములుగు ఎస్పీ డాక్టర్ శబరీష్ ఎదుట సోమవారం లొంగిపోయారు. ఈ మేరకు అమెపై ఉన్న రివార్డును ఎస్పీ అందించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలను వెల్లడించారు. మావోయిస్టు సిద్ధాంతాలు వ్యర్థమని గ్రహించి, తన కుటుంబంతో కలసి ప్రశాంతమైన జీవితం గడపాలని ఆమె ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తుపాకులగూడేనికి చెందిన పుల్సం పద్మ కుంటుంబంలో పెద్ద కుమార్తె కాగా, ముగ్గురు తోబుట్టువులు ఉన్నారు. ఏటూరునాగారం దళం తరుచూ వారి గ్రామానికి వచ్చి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడంతో పద్మ పీడబ్ల్యూజీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితురాలై, ప్రేరణ పొందింది. 1998లో సీపీఐ(ఎంఎల్) పీడబ్ల్యూజీలో చేరి, 2001 వరకు ఏటూరునాగారం దళంలో పార్టీ సభ్యురాలిగా పని చేశారు. 2001లో మహిళా దళానికి బదిలీ అయిన ఆమె 2004 వరకు అక్కడే పనిచేశారు. 2005లో మహిళా దళం కమాండర్‌గా నియమితురాలయ్యారు. అదే ఏడాది కటకం సుదర్శన్ అలియాస్ ఆనంద్ (సీసీఎం) ను వివాహం చేసుకొని, ఆనంద్ రక్షణ విభాగానికి బదిలీ అయింది. 2007లో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో పెరుగుతున్న ఒత్తిళ్ల కారణంగా భర్త ఆనంద్ తో కలిసి డీకేఎస్ జడ్సీకి బదిలీ అయ్యారు. అదే సంవత్సరంలో ఏరియా కమిటీ సభ్యురాలి (ఏసీఎం)గా పదోన్నతి పొంది, ఆనంద్ రక్షణ విభాగంలో డిప్యూటీ కమాండర్‌గా పనిచేసింది. ఈమె తెలంగాణ, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో అనేక హింసాత్మక ఘటనల్లో పాల్గొంది. జూలై 2024లో, ఈమె ఒక ద్విచక్ర వాహనంపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడడంతో ఎడమచేతికి తీవ్ర గాయమైంది. అనారోగ్య సమస్యలు పెరగడంతో పార్టీ కష్టాలను తట్టుకునేందుకు శారీరకంగా సామర్థ్యం కోల్పోయింది. దీంతో తెలంగాణ ప్రభుత్వ పునరావాస కార్యక్రమాల వైపు ఆకర్షితురాలై తన కుటుంబంతో ప్రశాంతమైన జీవితం గడపాలని సంకల్పించి లొంగిపోయింది. ఈ సందర్భంగా, మిగతా మావోయిస్టు పార్టీ నాయకులు, పార్టీ సభ్యులు ములుగు జిల్లా పోలీసుల ఎదుట లొంగిపోవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి రివార్డ్‌తో పాటు, ప్రభుత్వం పునరావాసం కల్పించి, వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఓఎస్డీ గీతే మహేష్ బాబాసాహెబ్, ములుగు డీఎస్పీ ఎన్.రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ.. కన్నావు.. చంపావా..!

- **తల్లి ఇచ్చిన గడ్డిమందు తాగి చిన్నారి మృతి**
- **పోలీసు అధికారితో సంబంధం ఉన్నట్లు ఆరోపణ**
- **మృతదేహంతో 12 గంటలు గ్రామస్తుల ధర్నా**
- **పోలీసుల హామీతో విరమణ**



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ మండలంలోని జోగ్య తండ గ్రామ పంచాయతీ పరిధిలోని మంగళ్ తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ ఉష భర్త వెంకటేష్ నాలుగు నెలల క్రితం అనారోగ్య కారణాలతో మృతి చెందారు. వారికి ఇద్దరు సంతానం. కుమారుడు వరుణ్ తేజ, కూతురు నిత్యశ్రీ ఉన్నారు. అయితే చిన్నారులిద్దరూ ఈ నెల 5వ తేదీన వాంతులు, విరోచనాలతో ఇబ్బంది పడుతుండగా ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఫుడ్ పాయిజన్ కావచ్చు అనే అనుమానంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ లోని నీలోఫర్ ఆసుపత్రికి తరలించారు. అయితే ఉష అత్తింటివారు మాత్రం తమ కోడలు ఉషనే శీతల పాణియంలో గడ్డి మందు కలిపి పిల్లలకు తాగించిందంటూ ఆరోపించారు. ఈ మేరకు ఉష మరిది రాంబాబు ఈ నెల 10న డోర్నకల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. కాగా నీలోఫర్ లో చికిత్స పొందుతున్న నిత్యశ్రీ(5) ఆదివారం మృతి చెందారు. పోస్టుమార్టం అనంతరం దహన కార్యక్రమాల నిమిత్తమై స్వగ్రామం జోగ్యతండా కు సోమవారం చిన్నారి పార్థివ దేహం తీసుకొచ్చారు. అయితే మృతురాలి తల్లి ఉష వచ్చాకే దహన సంస్కారాలు చేపట్టాలంటూ గ్రామస్థులు పెద్దఎత్తున తరలి వచ్చి ప్రధాన రహదారిపై ధర్నాకు దిగారు. ఆమె వచ్చే వరకు మృతదేహాన్ని అంబులెన్స్ నుంచి దించేది లేదంటూ భీష్మించారు. ఉషకు స్థానికంగా ఉన్న ఒక పోలీస్ అధికారితో అక్రమ సంబంధం ఉన్నందునే చిన్నారులను అడ్డు తొలగించుకునేందుకు గడ్డి మందు తాగించారని ఆరోపించారు. దాదాపు 12 గంటలపాటు ధర్నా నిర్వహించారు. చిన్నారని మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షంచాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. దీంతో సీఐ భూక్య రాజేష్, రవికుమార్, ఎస్సై ఉమ గ్రామస్తులతో పలు దఫాలు చర్చలు జరిపారు. చిన్నారి మృతికి కారణమైన పోలీస్ అధికారిపై విచారణ జరిపించి అయన పాత్ర ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ హామి ఇవ్వటంతో గ్రామస్తులు ధర్నా విరమించారు. అనంతరం నిత్యశ్రీ మృత దేహాన్ని అమె తాతా ఇంటికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు.



# పలు కళాశాలల్లో ఎమ్మెల్సీ ప్రచారం

## సుందర్ రాజ్ కు అధ్యాపకుల మద్దతు

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్–ఖమ్మం–నల్గొండ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో సోమవారం ఎస్.సుందర్ రాజ్ యాదవ్ కు మద్దతుగా నగరంలోని ఎల్బీ కళాశాల, ఏవీవీ కళాశాల, ఆంధ్రబాలిక కళాశాలతోపాటు పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో విస్తృత ప్రచారం నిర్వహించారు. స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచిన సుందర్ రాజ్ యాదవ్ అధ్యాపకులు, ఉపాధ్యాయులను కలుసుకొని తనను గెలిపించాల్సిందిగా కోరారు. దీంతో ఉన్నత విద్యావంతుడు, పరిపాలనాధక్షుడు, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు తెల్సిన వ్యక్తి, సచ్ఛీలుడు, అందరికీ లోకల్ గా అందుబాటులో ఉండే సుందర్ రాజ్ యాదవ్ కి ఓటు వేసి గెలిపిస్తామంటూ ప్రతిన భూణారు. ఆయనకు మద్ధతుగా నిలుస్తామంటూ హామీ ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో ప్రొఫెసర్ గడ్డం భాస్కర్, పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, న్యాయవాధి బండా వివేకానందం, చక్రపాణి, సంబంధిత పాఠశాల స్కూల్ ఉపాధ్యాయులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని సుందర్ రాజ్ కు మద్దతు తెలిపారు.



# ప్రెస్ క్లబ్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

## సానుకూలంగా స్పందించిన ప్రావీణ్య

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో జరుగుతున్న సంఘటనలు, వ్యవహారాలపై సమగ్ర విచారణ జరిపి జర్నలిస్టులందరికీ ఉపయోగ పడేలా చర్యలు తీసుకోవాలంటూ జర్నలిస్టుల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ కలెక్టర్ పి.ప్రావీణ్యకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు జేపీఐవీ బాధ్యులు ఎం.నంబూద్రిపాద్, షంశుద్దీన్, నూటెంకి ప్రాభాకర్, మొగిలి శ్రీనివాస రావు, బూజుగుండ్ల శ్రీనివాస్, శ్రవన్ తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE. EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com